క్లుప్తంగా

పెద్దమ్మకు పూజలు

దొర్నిపాడు:మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వేకువజామునుంచే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. కొందరు గాజులు, నిమ్మకాయలు, చీరలు, పిండి వంటలు సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు.

భక్తి శ్రద్ధలతో కృతజ్ఞతార్పణల పండుగ

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని హోలీక్రాస్ కెథడ్రల్ పాస్టరేట్-2(ఆల్‌సెయింట్ చర్చ్) ఆలయంలో కృతజ్ఞతార్పణలు(కోత పండుగ)ను డీనరీ చైర్మన్ రెవరెండ్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. నంద్యాల డయాసిస్ ఇన్‌చార్జి బిషప్ ది రైట్‌రెవరెండ్ ఐజక్ వరప్రసాద్ మాట్లాడుతూ తమ సంపదనలో కొంత మొత్తాన్ని దేవుడికి విరాళంగా అందించాలని సూచించారు. దశమ భాగం చెల్లిస్తే కుటుంబాలు సమృద్ధిగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. కోత పండుగ సందర్భంగా ఆలపించిన ప్రత్యేక గీతాలు ఆకట్టుకున్నాయి. కిరణ్‌కుమార్, బాలన్న, పాస్టర్లు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

నంద్యాల(న్యూటౌన్): ప్రభుత్వాసుపత్రిలో పని చేసే కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య కోరారు. ఆదివారం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సమావేశం జి.ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లకు జీతాలు పెంచి ప్రతి నెల 5వ తేదీలోగా చెల్లించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఇవ్వాలన్నారు. బాలకృష్ణ, మెడికల్ యూనియన్ నాయకులు సుశీలమ్మ, శ్రీనివాసులు, మహేష్, ప్రసాద్, తులసి, రమణమ్మ, శివ, పుల్లయ్య, సులోచన పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నమూనాలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారు ఆదివారం ఎన్‌జీఓ కాలనీ కోదండ రామాలయంలో ఏర్పాటు చేసిన అరుణాచలేశ్వర గిరిప్రదక్షిణ నమూనాలు ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు సావిత్రి, హరిప్రియ మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడానికి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. నమూనా శిబిరాలను వైఎస్సార్‌సీపీ నాయకుడు దేశం సుధాకర్‌రెడ్డి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు వసుంధర ప్రారంభించారు.కార్యక్రమం 14వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు.


నేడు మార్కెట్ల వేలం

శిరివెళ్ల: ఈ నెల 11వ తేదీన యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ మార్కెట్ల బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు సర్పంచు అయ్యలూరి సుభహాన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వేలం పాటలు నిర్వహిస్తామన్నారు. పాల్గొనే వారు వారం సంతకు రూ. 50 వేలు, దిన మార్కెట్‌కు రూ.30 వేలు, కబేలాకు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించాలని సూచించారు. పంచాయతీకి బకాయిలున్న వారు పాటలకు అనర్హులన్నారు.

కేంద్రం చర్యలు గర్హనీయం

నంద్యాల (సెంట్రల్): మద్దతు ధరతో సహా పలు డిమాండ్లపై పోరాడుతున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం డ్రోన్లు, ప్లాస్టిక్ బుల్లెట్లతో అణిచివేయాలని చూడటం దారుణమని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జ దశరథ రామిరెడ్డి అన్నారు. కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులు చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా ఆదివారం నంద్యాలలోని గాంధీ చౌక్ గాంధీ విగ్రహం దగ్గర సమితి ఆధ్వర్యంలో సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. సమితి కార్యాలయం నుంచి శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. బొక్కెం కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, శంకరరావు, ఈశ్వర్ రెడ్డి, ఖాసీం యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు



ఆళ్లగడ్డలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఆళ్లగడ్డ: రాబోవు ఎన్నికల్లో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రమేష్‌బాబు హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆదివారం కేంద్ర బలగాలతో పాతబస్టాండు, నాలుగురోడ్ల సర్కిల్, ఏసునాథపురం, కొత్తబస్టాండ్ ప్రాంతాల్లో కవాతు నిర్వహించారు. ఎస్ఐ వెంకటరెడ్డి, బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వరింధర్ కుమార్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయి పెంపు

శిరివెళ్ల: మండల కేంద్రంలోని 5 ట్రాన్స్‌ఫార్మర్ల స్థాయిని ఆదివారం పెంచారు. వంద కేవీఏ-3 ట్రాన్స్‌ఫార్మర్లతో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా ఉండేది కాదు. ఏడీఈ రవికాంత్ చౌదరి పర్యవేక్షణలో రామాలయం, ఆనకట్ట, హాయి స్కూల్, సినిమా హాలు, హుసేన్ మసీద్ వద్ద రూ. 30 లక్షల విలువజేసే 160 కేవీఏ-2 స్థాయి గల ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఓవర్‌లోడ్ లేకుండా వినియోగదారులకు విద్యుత్ సరఫరా జరుగుతుందని ఏడీఈ అన్నారు. ఏఈ మల్లికార్జున ఉన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు..

- మరో వారంలో పది పరీక్షలు
- సన్నద్ధమవుతున్న విద్యార్థులు
- ప్రత్యేక ప్రణాళికతో అభ్యాసకులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు
- పరీక్షలపై భయం తొలగేలా అవగాహన
- వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ



యాళ్లూరు హైస్కూల్‌లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు,



గోస్పాడు మోడల్ స్కూల్‌లో ప్రత్యేక తరగతుల్లో చదువుకుంటున్న విద్యార్థులు

గోస్పాడు/నంద్యాల (న్యూటౌన్): విద్యార్థి ఉజ్వల భవితకు పదో తరగతి తొలిమెట్టు. పరీక్షల్లో వంద శాతం ఉత్తమ ఫలితాల సాధనపై ఉపాధ్యాయులు, విద్యార్థులు అవిశ్రాంతంగా కృషి చేస్తు న్నారు. ప్రత్యేక ప్రణాళికను పకడ్బందీగా విద్యాశాఖ అధికారులు అమలు చేస్తూ విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్నాయి. నంద్యాల జిల్లాలో అన్ని విద్యా సంస్థల నుంచి ఈ ఏడాది 30,295 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..

పరీక్షల సమయంలో తల్లిదండ్రులు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. ఎలక్ట్రానిక్ పరికరాలు, టీవీ, క్రీడలు, విహారయాత్రలు వంటి వాటికి పిల్లలను దూరంగా ఉంచాలి. పాఠశాలలో మాత్రమే కాకుండా ఇంటి వద్ద కూడా చదివించాలి. అప్పుడే మంచి మార్కులు సాధించడానికి అవకాశం ఉంటుంది. పరీక్షల సమయంలో విద్యార్థులకు సరైన అవగాహన, ప్రతిస్పందన, స్వీయ విశ్లేషణ, నైపుణ్యాలను పెంచుకునేలా చూడాలి. ప్రాక్టీస్ ఆధారిత ప్రిపరేషన్ కు ప్రాధాన్యం ఇవ్వాలి. అనువర్తిత నైపుణ్యం పెంపొందించుకునేలా చదవాలి.ప్రతి అంశాన్ని సొంతంగా విశ్లేషించేలా అభ్యాసం చేయించాలి. పరీక్షకు ముందు నుంచి పూర్తిగా పరీక్షల కోసమే సమయం కేటాయించాలి.

ప్రత్యేక ప్రణాళికలతో సత్ఫలితాలు...

పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు డిసెంబర్ నుంచే ప్రత్యేక ప్రణాళికలో భాగంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతున్నారు. అందులో భాగంగా పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం ,సాయంత్రం వేళల్లో స్టడీ క్లాసులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరుస్తున్నారు. విద్యార్థులకు ఇప్పటికే ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు మూడు, సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష ఒకటి, రివిజన్ టెస్ట్ పరీక్షలు నాలుగు, ప్రీ ఫైనల్ రెండు నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేశారు. ముందుగా పరీక్షలపై భయం, ఆందోళన, ఒత్తిడి లేకుండా వారిని మానసికంగా బలంగా తీర్చిదిద్దుతున్నారు.

ప్రత్యేక తరగతులతో ఉపయోగం



యాళ్లూరు హైస్కూల్లో పదో తరగతి చదువుతున్నా. ఈ నెలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. ప్రభుత్వ పాఠశాల అయినా మా ఉపాధ్యాయులు గత నాలుగు నెలల నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధిస్తాను. ప్రత్యేక తరగతులు ఎంతో ఉపయోగకరం. **– బేబిలక్ష్మి, పదవ తరగతి విద్యార్థిని, యాళ్లూరు**

పరీక్షలపై భయం తొలగించారు



రోజూ ప్రత్యేక తరగతులతో పాటు ఇప్పటికే చాలా పరీక్షలు నిర్వహించారు. దీంతో పబ్లిక్ పరీక్షలు అంటే మాకు ఒత్తిడి,భయం లేకుండా పరీక్షలు సులువుగా రాసేలా తీర్చిదిద్దారు. పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి సమాధానాలు తెలుసుకుంటున్నాం. పరీక్షల్లో ఎలాంటి ప్రశ్నలు వచ్చిన రాయడానికి సిద్ధంగా ఉన్నాం. **–అంజన్‌కుమార్‌రెడ్డి, పదవ తరగతి విద్యార్థి, గోస్పాడు**

పర్యవేక్షిస్తున్నాం



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దారు, ఎంపీడీఓ, ఎంఈఓలతో కలిసి పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పర్యవేక్షిస్తున్నాం. డీసీఈబీ ఇచ్చిన 60 రోజుల కార్యాచరణ కూడా అమలు చేశాం. వంద శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేస్తున్నాం . నేటి నుంచి విద్యార్థులు హాల్‌టికెట్లు పొందవచ్చు. **– సుధాకర్‌రెడ్డి, డీఈఓ, నంద్యాల**

నేడు చేయూత చెక్కుల పంపిణీ

దొర్నిపాడు: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని, ఇందుకు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి రానున్నారని ఎంపీడీఓ సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై వారితో చర్చించారు. బుర్రారెడ్డిపల్లె 156, చాకరాజువేముల 263, దొర్నిపాడు-1లో152, దొర్నిపాడు-2లో 172, గుండుపాపల 97, కొండాపురం 121, క్రిష్టిపాడు 104, డబ్ల్యూ గోవిందిన్నె 180, డబ్ల్యూ కొత్తపల్లె 88 మందికి చేయూత సొమ్ము రూ.18,750 నగదు వారి ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు. లబ్ధిదారులు సమావేశానికి హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఏపీఎం బాబు పాల్గొన్నారు.

నేడు స్పందన

ఉయ్యాలవాడ : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వెంకటరమణ ఆదివారం తెలిపారు. గ్రామ సచివాలయాల్లో రోజూ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని, అక్కడ సమస్యలకు పరిష్కారం లభించకపోతే మండల కేంద్రంలో జరిగే కార్యక్రమంలో వినతి పత్రాలు అందించాలని కోరారు.

వ్యవసాయ విద్యుత్ వేళలు

ఉయ్యాలవాడ : మండలంలోని రైతులకు పగటిపూట 7 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ గురప్ప తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి వారం పాటు కొండుపల్లె, ఇంజేడు, అక్కంపల్లె, హరివరం, ఎస్.కొత్తపల్లె ఫీడర్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 నుంచి సాయంత్రం 3 గంటల వరకు, మాయలూరు, సుద్దమల్ల ఫీడర్ల కిందనున్న గ్రామాలకు ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ వివరించారు.

పోలీస్ స్టేషన్ చేరిన పది ప్రశ్న పత్రాలు



పోలీస్‌స్టేషన్‌లో ప్రశ్న పత్రాలను భద్ర పరుస్తున్న అధికారులు

రుద్రవరం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఆదివారం రుద్రవరం పోలీస్ స్టేషన్‌కు చేర్చినట్లు కస్టోడియన్ సుబ్బరాయుడు, జాయింట్ కస్టోడియన్ బాలగురప్ప తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మండంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని 512 మంది విద్యార్థులు రాయనున్నారు.వారి కోసం ప్రభుత్వం స్థానిక జెడ్పీ హెచ్ఎస్, నర్సాపురంలోని ఎస్టీ థామస్ మార్థోమా స్కూలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది. విద్యార్థులు పరీక్షలు రా సేందుకు మొదటి సెట్ ప్రశ్న పత్రాలు పాఠశాలకు రాగా వాటిని పోలీస్ స్టేషన్‌లో భద్ర పరచినట్లు కస్టోడియన్లు వివరించారు.

ఉయ్యాలవాడ : ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి ప్రశ్న పత్రాలు ఆదివారం ఉయ్యాలవాడకు చేరాయి. 7 సబ్జెక్ట్‌లకు సంబంధించిన ప్రశ్న పత్రాలు వచ్చాయని ఎంఈఓ వీర ప్రతాప్‌రెడ్డి తెలిపారు.స్థానిక మోడల్ స్కూల్ కేంద్రంలో పరీక్షలకు హాజరు కానున్న 287 మంది విద్యార్థులకు, నొస్సం పరీక్షా కేంద్రానికి సంబంధించి 138 మంది విద్యార్థుల అవసరమైన ప్రశ్నపత్రాలను ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్‌లోనే భద్ర పరుస్తున్నట్లు వెల్లడించారు. రెండు కేంద్రాలకు చెందిన చీఫ్ డిపార్ట్‌మెంటల్ అధికారులు శకుంతల, నాగరాజు, రామచంద్రారెడ్డి, చంద్రశేఖరయ్య పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



పురస్కారాలు పొందిన వారితో వైద్యులు

నంద్యాల టౌన్ : మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధారాణి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలను పురస్కరించుకుని స్థానిక మధుమణి నర్సింగ్ హోంలో ఆదివారం నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైద్యులు డాక్టర్ రాణి ప్రమీల,డాక్టర్ కార్తీకి, డాక్టర్ యశోదర, రిటైర్డ్ నర్సింగ్ సూపరింటెండెంట్ శాంత కుమారి, సంఘమిత్ర నిర్వాహకురాలు, శారదా విద్యాపీఠం ఉపాధ్యక్షులు విజయశ్రీ, రవీంద్ర హైస్కూల్ ప్రిన్సిపాల్ మాధవి, స్నేహ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సావిత్రి, ప్రభుత్వ బాలికల పాఠశాల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకురాలు శశికళలకు పురస్కారాలు అందజేశారు. ఉపాధ్యక్షులు డాక్టర్ మాధవి, మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ సరిత,శైలజ,డాక్టర్ మధుసూదనరావు,రాజశేఖర్, విజయభాస్కర్ రెడ్డి, పనీల్ కుమార్, వైద్యులు నాగమణి,లక్ష్మీ సౌజన్య, కల్పన,నర్మద పాల్గొన్నారు.

జగనన్న పాలనంతా అభివృద్ధే



చాగలమర్రిలో శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గంగుల,



ఎమ్మెల్యే గంగుల సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన దృశ్యం

- నాలుగున్నరేళ్లుగా రోజూ పనుల జాతరే
- గ్రామాల్లో నిర్మాణాల జోరు
- మండలంలో రూ.13.50 కోట్లతో పూర్తయిన నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల

చాగలమర్రి: జగనన్న సీఎంగా పదవి చేపట్టినప్పటి నుంచి పల్లెల్లో అభివృద్ధి జోరుగా సాగుతోందని, నిత్యం పనుల జాతరేనని, నాలుగున్నరేళ్ల పాటు గ్రామాల్లో ఇంతకు ముందు చూడనన్ని పనులు చేసి వారి మన్ననలు పొందారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి పేర్కొన్నారు. మండలంలో వివిధ గ్రామాల్లో రూ.13.50కోట్లతో చేపట్టిన 40 అభివృద్ధి పనులు పూర్తవడంతో వాటిని ఆదివారం ప్రారంభించారు.అలాగే పెద్దబోధనం నుంచి తోడేండ్లపల్లె గ్రామం వరకు మంజూరైన రూ.3.35 కోట్ల బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే తోడేండ్లపల్లె, చక్రవర్తులపల్లె, ఎం.తండా, ఓజీ తండా, ముత్యాలపాడు, డి.కొత్తపల్లె, చాగలమర్రి గ్రామాల్లో సుమారు 35కి పైగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తవడంతో వాటి శిలాఫలకాలను ఆవిష్కరించారు. చాగలమర్రిలో-2, డి.వనిపెంటలో-1 సచివాలయ భవనాలను ప్రారంభించారు. ఎం.తండాలో ధోబీఘాట్ బోర్ విద్యుత్ మోటార్‌ను ప్రారంభించారు. పెద్దవంగలిలో నిర్మించిన రైతుభరోసా కేంద్ర ప్రారంభించి సిబ్బందికి తాళాలు అందజేశారు. చిన్నవంగలిలో నిర్మించిన ఓహెచ్‌ఆర్ఎస్ ట్యాంకును, ముత్యాలపాడులోని జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన కానాల పక్కృద్దీన్ నిర్మించిన నూతన పక్కా గృహాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ షేక్.బాబులాల్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ముల్లాఖాదర్‌బాషా, ఎంపీపీ వీరభద్రుడు, జెడ్పీటీసీ జి.లక్ష్మీదేవి, సాగునీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జి.గణేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ములా రఫీ, సర్పంచ్‌లు గోవిందయ్య, బాలీశ్వరరెడ్డి, తులసమ్మ, శివమ్మ, శంకరమ్మబాయి, బంగారు షరీఫ్, మాళిబాషా, ఎంపీటీసీలు పత్తినారాయణ, లక్ష్మిరెడ్డి, వెంకటరాముడు, నరసింహుడు, వరికూటీ సుబ్బారాయుడు, మండల కో-ఆప్షన్‌సభ్యుడు జి.ఇబ్రహీం, మాజీ సర్పంచ్‌లు రమణారెడ్డి, చిన్ననాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పలపాటి రవి, రామగురివిరెడ్డి, పీఎంసీ చైర్మన్ అబ్దుల్లా, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, ఉప సర్పంచ్‌లు మహమ్మద్ సోహెల్, వెంకట్రామిరెడ్డి, మండల నాయకులు చక్రం షబ్బీర్, మురళి, సుబ్బయ్య, నారపురెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు వి.షరీఫ్, డీఈలు లక్ష్మీనరసింహుడు, వెంకటసుబ్బయ్య, ఏఈలు కొండారెడ్డి, జయన్న పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

మండలంలోని డి.వనిపెంట గ్రామ సచివాలయం, చెంచుగూడెంలో నిర్మించిన వంతెనను ఆదివారం ప్రారంభించిన అనంతరం డి.వనిపెంట గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలకు చెందిన రజకులు, మజరా గ్రామమైన ఓజి తండాకు చెందిన 30 కుటుంబాలు సర్పంచ్ ఈశ్వరరెడ్డి, నాయకులు సుబ్బయ్య, రవి, మురళీ ఆధ్వర్యంలో టీడీపీని వీడి ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలోచేరారు.పార్టీలో చేరిన వారిలో బుక్కే శ్రీరాంనాయక్, బాలునాయక్, శంకర్‌నాయక్, జయరాం నాయక్, వెంకటేశ్‌నాయక్, క్రిష్ణానాయక్, తిరుపతినాయక్, హరిక్రిష్ణానాయక్, ఆవుల రాముడునాయక్, చాకలి నరసింహ్మ, ఓబులేసు, మాలకొండయ్య, లక్ష్మీనరసింహ, చిన్న ఓబులేసు, రాజు, కుమార్, పక్కీరయ్య తదితరులున్నారు.





మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సలీంనగర్ , నడిగడ్డ టీడీపీ నాయకులు

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

నంద్యాల: పట్టణంలోని ఉప్పరిపేట, నడిగడ్డ, సలీంనగర్‌కు చెందిన టీడీపీ నాయకులు ఇమ్రాన్, బాబు, వసీం, సమీర్, సబీర్, ఫరూక్, సోహెల్, అమ్ములు, నాయజ్, సద్దిక్‌తో పాటు మరో 330 కుటుంబాలు కౌన్సిలర్ బాషీద్, ఫైలట్, ఆదిల్ బాషా, మౌలాలి, రెహమాన్, దాదా ఆధ్వర్యంలో ఆదివారం మాజీ మంత్రి శిల్పామోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మాజీ మంత్రి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. శిల్పా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

వైభవం..తాతయ్య స్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నంద్యాల(అర్బన్): పట్టణంలోని రెవెన్యూ క్వార్టర్స్‌లో వెలసిన నంద్యాల పక్కీరప్ప తాతయ్య స్వామి ఆలయ ఆవరణలో స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం అనంతరం నిర్వహించే రథోత్సవ వేడుకల్లో నంద్యాల, కర్నూలు, ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం, మహబూబ్‌నగర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు తరలివచ్చారు. బోరుబండ తిమ్మగురుస్వామి, నంద్యాల పక్కీరప్ప తాతయ్యల రథోత్సవాల సందర్భంగా భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.శనివారం ఉదయం ఉపదేశం తీసుకున్న గురు బిడ్డలు కంకణధారణలతో రథోత్సవంలో పాల్గొన్నారు.

మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

నంద్యాల(న్యూటౌన్): మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి సమాన హక్కులు కల్పించాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సీఐటీయూ, యూటీఎఫ్, ఐద్వా నాయకులు వసుధా రాణి, కంటి వైద్యులు డాక్టర్ క్రాంతి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నిర్మల, నంద్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటలింగం, పీవీ ప్రసాద్, ఈశ్వరమ్మ, వీఓఏల యూనియన్ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య, యూటీఎఫ్ నాయకురాలు శాంతి, ప్రియ, సమీంబాను, సునీత, రమణకుమారి, ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్లను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న పీడీజీలు చిన్నపురెడ్డి, శ్రీరామమూర్తి హాజరై మాట్లాడారు. క్లబ్ అధ్యక్షుడు దస్తగిరి పాల్గొన్నారు.





ఉయ్యాలవాడ సమీపంలో కుందూ నదిలో ప్రవహిస్తున్న నీరు, బోడెమ్మనూరు సమీపంలో నది నుంచి పైపులైన్ ద్వారా మిరప పంటకు నీటినందిస్తున్న దృశ్యం

కుందూకు జలకళ

ఉయ్యాలవాడ :వర్షాభావ పరిస్థితుల కారణంగా శ్రీశైలం, వెలుగోడు, అవుకు జలాశయాల్లో పూర్తి స్థాయి నీటి నిల్వలు లేవు. రైతులు పంటలు నష్టపోకుండా ప్రజా ప్రతినిధులు అధికారులతో మాట్లాడి విడతల వారిగా ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూనదికి నీటిని విడుదల చేయించారు. దీంతో ఖరీఫ్ పంటలు పండాయి. అయితే రబీ సీజన్‌లో రెండవ పంట సాగు చేయవద్దని ప్రభుత్వం ముందే రైతులకు సూచించింది. అయినా కొందరు రైతులు కుందూనది తీరం వెంట వరి, కొర్ర, మినుము, నువ్వులు తదితర పంటలు సాగు చేశారు. వేసవి కాలం కావడంతో కుందూనదిలో నీటి ప్రవాహం నిలిచిపోయింది. అలాగే ఎండలు ముదరడంతో బోర్ల నుంచి నీటి ఊట తక్కువైంది. దీంతో పంటలు వాడుముఖం పట్టాయి. ఈ సమయంలో ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల, దొర్నిపాడు మండలాల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు తాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల క్రితం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి కుందూనదికి నీటిని విడుదల చేశారు. దీంతో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీటి అవసరాలు తీరాయి.



మాయలూరు సమీపంలో వరి పంటలో రసాయనిక ఎరువు చల్లుతున్న మహిళా రైతు



క్రిష్టిపాడులోని కుందూనదిలో చిన్నారుల సందడి

ఎండ తాపం తాళలేక

దొర్నిపాడు: మార్చి మొదటి వారంలోనే మే నెలను తలపిస్తున్నాడు భానుడు. ఉదయం 10 గంటలు దాటితే బయటకు రావడానికి జనం ఇబ్బందులు పడుతున్నారు. మూగజీవాలు సైతం ఎండ తాపానికి తట్టుకోలేక పోతున్నాయి. దీంతో బర్రెల కాపరులు ఉదయం మేతకు తీసుకెళ్లిన గేదెలను మధ్యాహ్న సమయంలో నీటి, బురద మడుగుల్లో వదిలేస్తున్నారు. ఇక మహాశివరాత్రి నాటి నుంచి మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు రావడంతో చిన్నారులు కుందూ నదిలో మునకేస్తున్నారు. సరదాగా ఈత కొడుతూ ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందుతున్నారు.